# బీఆర్‌ఎస్‌తోనే రాష్ట్రం అభివృద్ధి

- ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి
- స్వార్థపూరిత నాయకులకు ఓటుతో బుద్ధి చెప్పాలి
- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్
- మోతె మండలంలో ఎన్నికల ప్రచారం


మోతెలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, పక్కన ఎంపీ బడుగుల

మోతె, నవంబరు 17 : బీఆర్‌ఎస్‌తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఆయన మండలంలోని నామవరం, రాఘవపురం, లాల్‌తండా, బల్లుతండా, సిరికొండ, రావిపహాడ్, అప్పన్నగూడెం, రాంపురం తండా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గులాబీ జెండానే నిరుపేదలకు అండగా నిలిచిందన్నారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రపంచంలో ఎక్కడా లేని పథకాలను సీఎం కేసీఆర్ అమలు చేశారన్నారు. మండలంలో ప్రతి గ్రామానికి సురక్షితమైన తాగునీరు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. కోదాడలో ఇప్పటి వరకు నిర్వహించిన అభివృద్ధి బీఆర్‌ఎస్ వల్లే జరిగిందన్నారు. రైతులకు పెట్టుబడి సాయం, మద్దతు ధర, సకాలంలో ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచడంతో రాష్ట్రంలో ప్రస్తుతం వ్యవసాయం పండుగలా మారిందన్నారు. నాడు కరెంట్ కోసం రోడ్లెక్కితే ప్రస్తుతం 24గంటల కరెంట్‌తో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. కోదాడ గడ్డపై గులాబీ జెండా ఎగురవేయాలని కోరారు. మరోసారి తనను ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీనిచ్చారు. ఎలాంటి గ్యారెంటీలు లేని కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మి మోసపోద్దని ప్రజలకు సూచించారు. ఎన్నికలు రాగానే కాంగ్రెస్ నాయకులకు ప్రజలు గుర్తొచ్చారా అని ప్రశ్నించారు. కరోనా సమయంలో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే వీరంతా ఎక్కడికి పోయారన్నారు. పని చేసే ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, కోదాడ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి, పచ్చిపాల వేణుయాదవ్, పార్టీ మండలాధ్యక్షుడు శీలం సైదులు, మాజీ ఎంపీపీ ఆరె లింగారెడ్డి, జిల్లా నాయకులు ఏలూరు వెంకటేశ్వర్‌రావు, సొసైటీ చైర్మన్లు వెంకట్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.


ప్రచారానికి స్వచ్ఛందంగా హాజరైన ప్రజలు

# అభివృద్ధిని గుర్తించి ఆదరించాలి

నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్‌ఎస్ నాయకుల ప్రచారం


కోదాడ రూరల్ : సూర్యాపేట రోడ్డు మసీదు వద్ద ప్రచారంలో పాల్గొన్న ఎస్‌కే.నయీం


మునగాల : కలకోవలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

కోదాడ రూరల్, నవంబర్ 17 : ముస్లిం మైనార్టీల సంక్షేమానికి పాటుపడిన ఘనత బీఆర్‌ఎస్‌కే దక్కుతుందని కార్మిక విభాగం జిల్లా నాయకుడు ఎస్‌కే.నయీం అన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని అనంతగిరి రోడ్డు, సూర్యాపేట రోడ్డులోని మసీద్ సెంటర్ల వద్ద శుక్రవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. ముస్లింల ఖబరస్తాన్, ఈద్గా అభివృద్ధికి లక్షల రూపాయలు మంజూరు చేసి అభిమానాన్ని చాటిన బొల్లం మల్లయ్యయాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ ఎస్‌కే.రహీం, మైనార్టీ పట్టణ అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఎస్‌డీ.తాజుద్దీన్, ఎస్‌కే.నిజాం, పట్టణ యూత్ ఉపాధ్యక్షులు ఎండీ.షాకీర్, అలీం, నిషార్, అబ్బు, ఆరీఫ్, సాధిక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిలుకూరు : కోదాడలో గులాబీ జెండా ఎగురడం ఖాయమని రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు దొడ్డా సురేశ్‌బాబు అన్నారు. శుక్రవారం ఆయన మండలవ్యాప్తంగా ఇంటింటి ప్రచారం నిర్వహించి బీఆర్‌ఆస్ మ్యానిఫెస్టో వివరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మితే మోసపోతామన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉండే మల్లన్నకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బెల్లంకొండ నాగయ్య, రాంబాబు, వెంకయ్య, రఫీ, పిచ్చ య్య, శ్రీను, భిక్షం, పాష, లింగరాజు, వీరబాబు పాల్గొన్నారు.

మునగాల : ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలో నిర్వహించిన ప్రచారంలో మాట్లాడుతూ బీఆర్‌ఎస్ కార్యకర్తలు మ్యానిఫెస్టో, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలని కోరారు. కార్యక్రమంలో కొంపెల్లి వీరబాబు, గన్నా నర్సింహారావు, ఉప సర్పంచ్ బెల్లంకొండ చిన్న వెంకన్న, గ్రామ రైతు సంఘం అధ్యక్షుడు అమరగాని వీరభద్రగౌడ్, వార్డు సభ్యులు మునగలేటి వీరబాబు, మునగలేటి నాగయ్య, పనస వీరయ్య, చిన్న సైదులు, అనంత శ్రీనివాస్, మండవ వీరబాబు, మునగలేటి శేఖర్, సైదయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నడిగూడెం : ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు బడేటి చంద్రయ్య కోరారు. మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన ప్రచారంలో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో దాసరి శ్రీను, సుదీప్, రవి పాల్గొన్నారు.



నడిగూడెంలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


చిలుకూరులో ఇంటింటికి ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


హుజూర్‌నగర్‌లో నాగదేవతకు పూజలు చేస్తున్న భక్తులు

## భక్తి శ్రద్ధలతో నాగుల చవితి

నేరేడుచర్ల / మఠంపల్లి / చిలుకూరు / హుజూర్‌నగర్, నవంబర్ 17 : హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల్లోని మండలాల్లో నాగుల చవతి వేడుకులను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు తెల్లవారుజామునే సమీప ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పుట్టలో పాలు పోసి నాగమ్మను వేడుకొని మొక్కులు చెల్లించుకున్నారు. మఠంపల్లి మండలంలోని మట్టపల్లి, బక్కమంతుల గూడెం, యాతవాకిళ్ల, పెదవీడు, రఘునాథపాలెంతో పాటు అన్ని గ్రామాల్లో నాగుల చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బక్కమంతులగూడెం త్రివేణినగర్‌లో గల గోపయ్య సమేత లక్ష్మీతిరుపతమ్మ ఆలయంలో నాగులపుట్ట వద్ద మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సిలువేరు నాగేశ్వర్‌రావు, భక్తులు పాల్గొన్నారు. చిలుకూరు మండలవ్యాప్తంగా నాగులచవితి పండుగను ఘనంగా నిర్వహించారు. కొండాపురంలో నూతనంగా నిర్మించిన నాగదేవత ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. హుజూర్‌నగర్ పట్టణంలో నాగుల చవితి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సాయిబాబా థియేటర్ వద్ద గల నాగమ్మ ఆలయానికి భక్తులలు పోటెత్తారు.


నేరేడుచర్ల శివాలయంలోని పుట్ట వద్ద పూజలు చేస్తున్న భక్తులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**CHANGE OF NAME**

★I, KANASANI NAGAMMA, Born on 01-01-1957, W/o. Kanasani Anjaiah, Ex-Army, R/o. 18-182/22/1/104, Shanthi Nager, Nandipahad Bypass Road, Miryalaguda, Nalgonda, TS-508 207, have Changed My Name as "KANASANI MALLESHWARI" for all purposes.
NT-320908

**WANTED**

★రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**KIDNY STONES**

★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం॥, అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580.
NT-320707

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

పూర్తి వివరాలకు :
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638 |